క్లుప్తంగా

వైభవంగా విగ్రహ స్థాపన



పరకాల : పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీకుంకుమేశ్వరస్వామి ఆలయంలో పునర్మ హారందీశ్వర విగ్రహ స్థాపన మహోత్సవాన్ని విగ్రహదాత, 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి సహకారంతో వేదమంత్రోచ్చార ణల నడుమ శుక్రవారం వైభవంగా నిర్వహిం చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్య క్షురాలు రావు పద్మ, రాష్ట్ర నాయకుడు డాక్టర్ సిరంగి సంతోష్‌కుమార్, కౌన్సిలర్లు జయంత్ లాల్, కొలనుపాక భద్రయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గందె వెంకటేశ్వరు, అర్చకుడు సంపత్ కుమార్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పరకాల : క్రియేటివ్ కరాటే ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి నిర్వహించున్న 31వ అంత ర్రాష్ట్ర ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్–2023 ట్రోఫీతోపాటు వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. అనం తరం క్రియేటివ్ కరాటే వ్యవస్థాపకుడు మాడ సంపత్‌కుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయ పాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

చేతిపంపు ప్రారంభం

శాయంపేట : మండలంలోని తహరాపూర్ గ్రామంలోని దళితకాలనీలో చేతి పంపును వార్డు సభ్యుడు, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కొమ్ముల సంతోష్ శుక్రవారం ప్రారంభిం చారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాల నీవాసులు బోరు చేతి పంపును వినియోగించు కోవాలని కోరారు. వేసవి నేపథ్యంలో తాగు నీటి ఎద్దడి నివారణ కోసం చేతిపంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బోర్ మెకానిక్ బాసాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

భీమదేవరపల్లి : మండలంలోని గట్లనర్సింగ పూర్, మాణిక్యాపూర్, ముల్కనూర్, రంగయ్య పల్లి గ్రామాలకు చెందిన సంగ కుమార్, ముక్కెర కుమార్, కన్నెబోయిన హరికృష్ణ, మాదం సంపత్, నాయిని మొగిలి, కూన వెంక టస్వామి, చిన్న మొగిలి, బుర్ర రాజయ్య, బైరి సదానందం, తదితరులు బీజేపీ నాయకుడు బొమ్మ శ్రీరాం ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్య క్షుడు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. కరీంనగర్‌లో సంజయ్‌ను శుక్రవారం కలిసి చేరినట్టు నోముల భిక్షపతి తెలిపాడు.

‘భద్రాద్రి’కి శ్రీరామదాసు భజన మండలి ఎంపిక

శాయంపేట : మండలంలోని సూరంపేటకు చెందిన శ్రీరామదాసు భజన మండలి సభ్యు లు భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించడా నికి ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్లు తెలిపారు. భజన మండలి సభ్యులకు భోజన, వసతి సదుపాయం రవాణా చార్జీలు ఆలయ నిర్వాహకులు కల్పిస్తారని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

కమలాపూర్ : మండలంలోని కమలాపూర్, అంబాల, శ్రీరాములపల్లి, శనిగరం, బత్తిని వానిపల్లి, వంగపల్లి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ కొండం శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ పల్లె వెంకట్‌రెడ్డి, బీజేపీ నాయకులు రమేష్, పిల్లి సతీష్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

గాయపడ్డ నాయకుడికి..

భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల సురేష్ ఇటీవల ప్రమాదంలో గాయపడగా ఆయన్ను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తకొవు శివ సేనారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రేపల్లి రంగనాథ్, మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిదురాల స్వరూప తదితరులున్నారు.

చికిత్స పొందుతూ వృదుడి మృతి

కమలాపూర్ : మండలంలోని కన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని రాములపల్లికి చెందిన బచ్చలి లక్ష్మయ్య (65) ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్ర వారం మృతి చెందినట్టు పోలీస్ ఇన్‌స్పెక్టర్ సం జీవ్ తెలిపారు. లక్ష్మయ్య గురువారం ప్రమా దానికి గురి కాగా ఆస్పత్రిలో చేర్చారు. మృతుడి కూతురు రజిత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

వన్యప్రాణులను రక్షించాలి

శాయంపేట : వన్యప్రాణులను రక్షించాలని ఓరుగల్లు వైల్డ్ లైఫ్ సొసైటీ సభ్యుడు మారెపల్లి సునీల్ కోరారు. తాళ్లకుంట చెరువు సమీపంలో బాతుల పెంపకందారులు కొంగలను వేటాడడానికి ఉచ్చులు బిగిస్తున్నారన్న సమా చారం తెలుసుకున్న ఆయన శుక్రవారం వారికి కౌన్సెలింగ్ చేశారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం –1972 మేరకు క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

బీజేపీకి గుణపాఠం తప్పదు

కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధర పెంచ డాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యం లో జిల్లాల్లో ధర్నా, రాస్తారోకో, వం టావార్పుతోపాటు ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పక తప్పదని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ప్రజలకు స్పష్టం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



భీమదేవరపల్లిలో..



పరకాల : ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న శ్రేణులు



దామెర : నిరసన తెలుపుతున్న శ్రేణులు



ఐనవోలు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్



నడికూడలో..



ఎల్కతుర్తిలో..



శాయంపేటలో..

కులమతాలకు అతీతంగా లబ్ధి

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు : రాష్ట్రంలో కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా పేదలకు లబ్ధి చేకూర్చు తున్నట్టు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోందని హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని కొత్తగట్టు గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను, పల్లె ప్రకృతి వనాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. అలాగే కొత్త ఉదయలక్ష్మి–రాజిరెడ్డి దంపతుల జ్ఞాప కార్థం వారి కుమారులు, కుటుంబ సభ్యులు ప్రభాక ర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజిరెడ్డి సంయుక్త ఆధ్వర్యంలో నిర్మించిన నూతన బస్‌స్టాండ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి దాతలను అభి నందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావే శంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధిని ఓర్వలేకే బీజేపీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ నాయకులను గ్రామాల్లోకి వస్తే నిలదీయాలను ప్రజలకు పిలుపు



బస్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మారెడ్డి

నిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొల్లెబోయిన రాధ రవియాదవ్, సర్పంచ్ బోల్ల నరే ష్, ఎంపీటీసీ రజనీకర్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌కుమార్, ఈజీఎస్ ఏపీఓ రాజిరెడ్డి, రైతు కోఆర్డినేటర్ ఎన్కతాల్ల రవీందర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు లేతాకుల సం జీవరెడ్డి, బొల్లోజు కుమారస్వామి, నాయకులు రాజే శ్వర్‌రావు, రాజస్వామి తదితరులు పాల్గొన్నారు.

‘ఏడాది గడచినా బిల్లు ఇవ్వట్లే..’

ఆత్మకూరు : అగ్రంపహాడ్ సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా రోడ్ గ్రావెలింగ్ పనులు చేసి ఏడాది గడచినా ప్రభుత్వం తనకు బిల్లులు ఇవ్వట్లే దని మండలంలోని అక్కంపేట మాజీ సర్పంచ్ కూస కుమారస్వామి తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల కోసం రూ.5 లక్షల వ్యయంతో పనులు చేశా నని వాపోయారు. ప్రభుత్వం, అధికారులు స్పం దించి బిల్లు ఇప్పించి ఆదుకోవాలని కోరాడు.

గ్రంథాలు అందజేత

భీమదేవరపల్లి : మండలంలోని ముల్కనూర్ గ్రామంలోని ప్రజాగ్రంథాలయానికి ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో 100 త్రైత సిద్ధాంత గ్రంథాలను జెడ్పీటీసీ వంగ రవి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. కార్యక్ర మంలో సర్పంచ్ మాడ్గుల కొంరయ్య, పల్లా ప్రమో ద్‌రెడ్డి, ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి అధ్యక్షుడు సదా నిరంజన్ సిద్ధాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కమలాపూర్ : మండలంలోని గూనిపర్తిలో సామం తుల శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పింగిలి ప్రదీప్‌రెడ్డి, రాగిడి తిరుపతిరెడ్డి రూ.10 వేల చొప్పున శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. తొలుత శ్రీనివాస్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎర్రం ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ తక్కళ్లపెల్లి సత్యనారాయణరావు, శ్రావణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం..

ధర్మసాగర్ : మండలంలోని ముప్పారం గ్రామానికి చెందిన బొనగాని కుమారస్వామి గౌడ్ ఈనెల 1న మృతి చెందగా బాధిత కుటుంబానికి కడియం యువసేన నాయకులు శుక్రవారం క్వింటా బియ్యం సాయంగా అందించారు. కార్యక్రమంలో కడియం యువసేన, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

భూమి పూజ

ఎల్కతుర్తి : మండలంలోని పెంచికలపేటలో రూ.20 లక్షల వ్యయంతో తలపెట్టిన గ్రామ పం చాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీడీఓ తూర్పాటి సునీత శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని చెప్పారు. డంపింగ్ యార్డ్, వైకుంఠ ధామాలు, తదితర అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సామెల జమున సురేష్‌రెడ్డి, ఎంపీటీసీ చెవుల కొమురయ్య, పీఆర్ ఏఈ ప్రణవ్, వార్డు సభ్యులు భూపతిరెడ్డి, రమేష్, రమాదేవి, దుగ్యానీ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ జిమ్ ప్రారంభం

ధర్మసాగర్ (వేలేరు) : మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం నాగకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ శుక్ర వారం ప్రారంభించి మాట్లాడారు. యువత కోసం జిమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ తిరు మల, శేఖర్, శ్రీకాంత్, నిరంజన్, కుమార్, అంకుశా వలీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ లక్ష్యం

ఐనవోలు : పేదల సంక్షేమమే బీఆర్‌ఎస్ పార్టీ లక్ష్య మని ఆ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్న పేట ఎమ్మెల్యే అరూరి రమేష్ స్పష్టం చేశారు. మం డలంలోని 72 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.53.06 లక్షల విలువైన కల్యాణలక్ష్మీ, షాదీము బారక్, 19 మంది బాధితులకు మంజూరైన రూ.6.98 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను, 29 మందికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కుట్టు మిషన్లను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో తహసీల్దార్ బొనగోని రాజేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ స్వరాష్ట్ర ఏర్పాటుతోపాటు తెలంగాణ ప్రజల సమగ్రాభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ఏర్పడిందని చెప్పారు. అదే



కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్

స్ఫూర్తితో రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలకు అవసర మైన సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మార్నేని మధుమతి, జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు, ఎంపీడీఓ వెంకటరమణ, ఏఓ కవిత, ఎస్సీ కార్పొరే షన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడీ) మాధవీలత తదిత రులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు అడ్డుకుని నిరసన

నడికూడ : రోడ్డు విస్తరణలో భాగంగా మండలం లోని నర్సక్కపల్లె గ్రామంలో తాటి చెట్టును జేసీబీతో తొలగిస్తుండగా గౌడ కులస్తులు, గ్రామస్తు లు శుక్రవారం అడ్డుకుని నిరసన తెలిపారు. సర్పం చ్‌ను నిలదీశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెం దిన పలువురు విలేకరుల ఎదుట గోడు వెళ్లబోసుకు న్నారు. గ్రామ సభ తీర్మానం లేకుండానే రోడ్డు విస్త రణ పనులు చేపడుతున్నారని వాపోయారు. ఎలాం టి ముందస్తు అనుమతి లేకుండానే తాటిచెట్టును జేసీబీతో తొలగిస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు కమీషన్ కోసమే సర్పంచ్ తమను ఇబ్బందులకు



సర్పంచ్‌ను నిలదీస్తున్న గ్రామస్తులు

గురి చేస్తున్నాడని ఆరోపించారు. రోడ్డు విస్తరణతో నష్టపోతున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తా మని హామీ పత్రాలు ఇచ్చినా ఆచరణలో చేసిందేమీ లేదన్నారు.

డిగ్రీ కళాశాలలో ‘కంటి వెలుగు’



పరకాల : కంటి పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



భీమదేవరపల్లి : కళ్లద్దాలు అందజేస్తున్న ఎంపీడీఓ

పరకాల : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిం చారు. అధ్యాపకులకు, విద్యార్థులకు పరీక్షలు నిర్వ హించి మందులు, అద్దాలు అందజేశారు. ఈ సంద ర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్‌కుమార్ మాట్లా డారు. ప్రతిఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వి.రాజయ్య, పి.సుభాషిణి, డాక్టర్ ఎం.నవీన్, డాక్టర్ ఎల్.ఇందిరదేవి, డాక్టర్ ఎం.అరుణ, ఆర్.కుమారస్వామి, అశోక్ మోరె, డాక్టర్ ఎస్.కిరణ్, దుప్పటి సంజయ్, జి.స్వప్న, ఎం డీ.రఫీ, టి.రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భీమదేవరపల్లి : మండలంలోని విశ్వనాథకాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీడీఓ భాస్కర్ శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్లకుపైబడ్డ ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఉచితంగా కళ్లద్దాలు అందిం చడంతోపాటు అవసరమైతే శస్త్రచికిత్సకు రెఫర్ చేస్తారని తెలిపారు. అనంతరం సిబ్బంది పలువురికి కంటి పరీక్షలు నిర్వహించగా ఎంపీడీఓ భాస్కర్ చేతుల మీదుగా కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్లెపు అనితరమేష్, ఎంపీహెచ్‌ఈఓ కేఎల్‌ఎన్.స్వామి తదితరులు పాల్గొన్నారు.

మత్స్య సొసైటీ చైర్మన్‌గా రాజమొగిలి



శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్‌గా కొప్పుల గ్రామానికి చెందిన గండి రాజమొగిలి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి విజయ్‌భాస్క ర్‌రెడ్డి ప్రకటించారు. పెద్దకోడెపాక గ్రామం లోని రైతు వేదికలో సొసైటీ పాలకవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. 9 మం ది డైరెక్టర్లకు గాను ఆరుగురు సకాలంలో, ఇద్దరు ఆలస్యంగా చేరుకున్నారు. కోరం సరిపోవడంతో అధికారులు ఎన్నికల ప్రక్రియను చేపట్టారు. నామినే షన్లు వేయడానికి 11 గంటల వరకే అనుమతించారు. అధ్యక్షుడిగా గండి రాజమొగిలి, ఉపాధ్యక్షుడిగా ఐరబోయిన రాజు, ప్రధాన కార్యదర్శిగా మోరె నరేష్ మాత్రమే నామినేషన్లు వేయడంతో వారి ఎన్నికను రిటర్నింగ్ అధికారి ధ్రువీకరించారు. ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు బందోబస్తు నిర్వహించారు.

మహిళలతోనే సమాజ అభివృద్ధి

భీమదేవరపల్లి : మహిళలతోనే కుటుంబాలు, తద్వా రా సమాజ అభివృద్ధి జరుగుతుందని జెడ్పీ చైర్మన్ డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్ తెలిపారు. మండ లంలోని ముల్కనూర్‌లో సర్వోదయ యూత్ ఆర్గనై జేషన్, గ్రామీణాభివృద్ధి సంస్థ, స్త్రీ,శిశు, సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహిం చిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమా నికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో మహిళలు కేవలం ఇంటికే పరిమితం అయ్యే వారని గుర్తు చేశారు. మారుతున్న పరిస్థితు లకు అనుగుణంగా అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారని తెలిపారు. మహిళల్లో డబ్బులు పొదుపు చేసుకునే ఆలోచన ఎక్కువంగా ఉంటుందన్నారు. మహిళ సంఘాలు ఆర్థిక పురోగతి సాధిస్తున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళ లకు వడ్డీలేని రుణాలు అందిస్తూ వారి అభివృద్ధికి దోహదపడుతున్నట్లు తెలిపారు. డీఆర్డీఓ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ భీమదేవరపల్లి భరతమాత సమాఖ్య ప్రభుత్వం అందిస్తున్న రుణాలను



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ సుధీర్‌కుమార్

సద్వినియోగం చేసుకుంటూ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మండల సమఖ్యగా గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాంతీయ సంచాల కురాలు వాణిశ్రీ మాట్లాడుతూ మహిళలు ప్రధానం గా ఆరోగ్యం పరిరక్షణలో ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత, జెడ్పీటీసీ వంగ రవి, ఎంపీడీఓ భాస్కర్, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, సీడీపీఓ స్వరూప, ఏపీఎం దేవానందం తదితరులు పాల్గొన్నారు.

‘చంద్రగిరి’ జాతర భక్తులకు వసతులు

● శాశ్వత కమిటీ చైర్మన్ గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి

దామెర : మండలంలోని కోగిల్వాయిలో ఈనెల 5 నుంచి జరగనున్న శ్రీచంద్రగిరి చెన్నకేశవస్వామి జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన వసతులు కల్పించనున్నట్లు శాశ్వత కమిటీ చైర్మన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గట్ల విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. జాతర అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శం కుస్థాపన చేసి మాట్లాడారు. గుట్టపైకి భక్తులు వెళ్లేం దుకు వీలుగా రహదారి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల కోసం గుట్టపై తాగునీటి, చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి గుట్టమీదున్న ఆలయాలను ముస్తా బు చేస్తున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7న స్వామి వారి కళ్యాణం నిర్వహించనున్నట్లు వివ రించారు. 15 రోజులపాటు జాతర జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ



పనులను ప్రారంభిస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి

వంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ మేకల వంశీ, వైస్ చైర్మన్ సంగర బోయిన వేణు, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమో హన్, ఉపసర్పంచ్ గోల్కొండ సాంబయ్య, కారోబార్ యజ్ఞ సురేష్, మేకల సంపత్, గోనెల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సును జయప్రదం చేయండి

● సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కయ్య

ఐనవోలు : నేడు (శనివారం) హనుమకొండలోని కళ్యాణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా రైతు సదస్సును జయప్రదం చేయాలని తెలం గాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చు క్కయ్య కోరారు. మండలంలోని ముల్కలగూడెం గ్రామంలో గుండెకారి మహేందర్ అధ్యక్షతన శుక్ర వారం నిర్వహించిన ఆ సంఘం కార్యకర్తల సమావే శానికి ముఖ్యఅతిథిగా చుక్కయ్య హాజరై మాట్లా డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకం గా జిల్లావ్యాప్తంగా పోరాటాలు చేస్తామని తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండి పర్వ తాలు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రజలను



మాట్లాడుతున్న ఎం.చుక్కయ్య

సమీకరించి పాలకులు అవలంభిస్తున్న తప్పుడు విధానాలపై అవగాహన కల్పించి చైతన్యవంతం చేసి సమరశీల పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు. సమావేశంలో సంఘం జిల్లా నాయకులు సంపత్, మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, మోహన్ రావు, శ్రీనివాస్, బాబురావు, మోహన్, చిన్న మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కూలీలు, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూరు : ఉపాధి హామీ కూలీల, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని దళిత బహుజన ఫ్రం ట్ (డీబీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలోని బృందం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం రాజేందర్ మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలు, హాస్టళ్లలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమౌతున్నారని చెప్పారు. ఉపాధి కూలీల హక్కులను కాపాడాలని, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పిం చాలని సూచించారు. తొలుత మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ, సాంఘీక సంక్షేమ హాస్టళ్లను సందర్శిం చి పరిశీలించారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై అధ్యయనం చేశారు. అలాగే ఉపాధి హామీ పని



కూలీలతో మాట్లాడుతున్న రాజేందర్

జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి కూలీలతో సమస్య లపై మాట్లాడారు. కార్యక్రమంలో ఆ ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలువేరు భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు సారయ్య, మల్లేష్, జయరాజ్, పుష్ప, జయ, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సేవలే ధ్యేయం

● ఆర్టీసీ డిపో మేనేజర్ జీవీకే.మూర్తి

కమలాపూర్ : ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఆర్టీసీ ముందుకు సాగు తోందని పరకాల డిపో మేనేజర్ జీవీకే.మూర్తి తెలిపారు. మండల కేంద్రంలో ‘ప్రజల వద్ద ఆర్టీసీ’ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్టీసీని కాపాడుకోవ డాన్ని ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని కోరారు. విద్యార్థులకు, డయాలసిస్ రోగులకు ఉచితంగా బస్ పాసులు, వికలాంగులకు సబ్సిడీ బస్ పాసులు అందిస్తున్నట్లు తెలిపారు. తొలుత



మాట్లాడుతున్న జీవీకే.మూర్తి

గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజాప్రతినిధు లతో సమావేశమయ్యారు. కార్యక్రమాల్లో సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతిరెడ్డి, ఆర్టీసీ ట్రాఫిక్ సూప ర్‌వైజర్ ఆర్‌కే.కుమారి, తదితరులు పాల్గొన్నారు.

‘కార్పొరేట్’ల లబ్ధి కోసమే ప్రైవేటీకరణ

శాయంపేట : కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చడా నికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్‌ఐసీ, రైల్వే, బ్యాంకింగ్, సింగరేణి, తదితరాలను ప్రైవేట్‌పరం చేస్తోందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట భిక్షపతి విమర్శించారు. మండలంలోని పెద్దకోడెపాక శివారులో గుడిసె వాసులు శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, తదితర నిత్యవసర సరుకుల ధరలు ఇష్టారీతిన పెం చుతూ పేదలపై పెనుభారం మోపుతోందని తెలిపారు. పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు బత్తిని సదానం దం, అనుకారి అశోక్, అరికిల్ల దేవయ్య, మారెపల్లి క్రాంతికుమార్, రమ తదితరులు పాల్గొన్నారు.